తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

పేజీలు : 08

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

గురువారం, 11.04.2024

Follow :



## ‘పొగ’ ప్రాణాలు తీస్తోంది

### డంపుయార్డ్‌ను వెంటనే తొలగించి ప్రజల ప్రాణాలు కాపాడాలి

### డంపు యార్డ్ పట్ల బాధ్యత లేని మునిసిపల్ అధికారులు, పాలకవర్గం.

### డంపు యార్డులో పొగ వల్ల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్న పట్టించుకోని అధికారులు.

**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి):**ఈ సందర్భంగా సిపిఐ నగర కార్యదర్శి కశిరెడ్డి సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు మాట్లాడుతూ...కరీంనగర్ నగర శివారులోని బైపాస్ రోడ్డులో ఉన్న డంపు యార్డ్ లో నిత్యం మంటలు రావడంతో డంపు యార్డ్ పరిసరా ప్రాంతాల ప్రజలు పొగతో అనారోగ్యానికి గురవుతున్నారని దీనివల్ల శ్వాసకోశ సమస్య వస్తుందని డంపు యార్డ్ లో నిత్యం మంటలు అంటుకోవడం వల్ల కోతి రాంపూర్, అలకాపురి కాలనీ, హౌసింగ్ బోర్డ్, గణేష్ నగర్, హనుమాన్ నగర్ కట్టరానీపూర్, లక్ష్మి నగర్ ప్రజలు పొగను పీల్చుకోవాల్సిన పరిస్థితి వస్తుందని గతంలో నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో 15 కోట్లతో డంపు యార్డ్ చెత్తను శుద్ధి చేయడం కోసం మిషనరీ తెచ్చారు కానీ అది మూడు నాళ్లా ముచ్చటగానే మూలకు పద్దదని ఆరోపించారు. గత రాత్రి నుండి డం పింగ్ యార్డ్ లో అగ్గి అంటుకుని పొగలు రావడం జరుగుతుందని తెలిపారు. డంపు యార్డులోని పొగ వల్ల నగర ప్రజలకు విష జ్వరాలు ఇతర వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని దీనిని వెంటనే ఇక్కడి నుంచి తొలగించి వేరే ప్రాంతానికి తరలించాలని వారు డిమాండ్ చేశారు. ఈ పొగ వల్ల బైపాస్ రోడ్ నుండి వెళ్లే వాహనాలకు రహదారి కనబడక యాక్సిడెంట్లు అయ్యే అవకాశం ఉందని పొగ వల్ల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్న మున్సిపల్ మేయర్, కార్పొరేటర్లు మొద్దు నిద్రలో ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఏటా ఇలా జరుగుతున్న మున్సిపల్ వారికి చలనం లేకపో వడం సిగ్గుచేటని వెంటనే



మిగతా 2లో..

## అంజన్న అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

### కొండగట్టు దేవస్థానంలో మంత్రి మంత్రి పొన్నం ప్రత్యేక పూజలు

**శంకరపట్నం(జనంసాక్షి):**కొండగట్టు అంజన్న స్వామిని రాష్ట్ర మంత్రి, ఎమ్మెల్యేలు బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడారు. హిందూ ఆరాధ్య దైవమైన శ్రీ కొండగట్టు అంజన్న స్వామిని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం తో పాటు ఇతర ప్రజాప్రతినిధులతో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మల్యాల మండలం కొండగట్టు అంజన్న స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. తెలుగు కళాకారుని తెలంగాణ రాష్ట్ర విశిష్ట మహిళ అవార్డు గ్రహీత గంగవ్వను, ఆమె స్వగ్రామం మల్యాల



మండలం లంబాడి పల్లెలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మత సామరస్యానికి ప్రతీక రంజాన్

### ఇఫ్తార్ విందులో జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

రామగిరి, (జనంసాక్షి) : మత సామరస్యానికి రంజాన్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. బుధవారం సాయంత్రం రామగిరి మండలం చందనాపూర్ గ్రామంలోని మజీద్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లింలతో కలిసి ఆయన ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లిం సోదరులకు రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందని, నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్ష చేస్తారని అన్నారు. అల్లా కృపతో ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండాలని ఆయన వేడుకున్నారు. ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.



## భూ ఆక్రమణకు సహకారం

### కరీంనగర్ కలెక్టరేట్ మాజీ ధరణి కో ఆర్డినేటర్ ఎల్లంకి బుచ్చిరాజు అరెస్ట్

### 14 రోజుల రిమాండ్.. జైలుకు తరలించిన కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ఎ.ప్రదీప్ కుమార్.

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 10 (జనంసాక్షి) :** నకిలీ ధృవపత్రాన్ని సృష్టించడమే గాక, దానిని ఉపయోగించి భూమిని ఆక్రమించినందుకుగాను మాజీ కొత్తపల్లి ఎమ్మార్వో చిల్ల శ్రీనివాస్ అతని బినామి, సహకరించినవారిపై కరీంనగర్ సీతారాంపూరుకు చెందిన బొంతల రఘు రాజు తన భూమిని కాజేసారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొత్తపల్లి పోలీస్ స్టేషన్ నందు12 మందిపై కేసు నమోదుకాగా వారిలో ముగ్గురుని అదుపులోకి తీసుకోని కోర్ట్ లో హాజరు పరచగా రిమాండ్ విధించిన విషయం విదితమే. అందులో మిగిలిన 9 మంది నిందితుల్లో ఒకరైన ఎ12 గా వున్న కరీంనగర్ భగత్ నగర్ కి చెందిన ఎల్లంకి బుచ్చిరాజు (తండ్రి శ్రీనివాస్) వయసు 31 సంవత్సరాలు, (గతంలో కలెక్టరేట్ లో ధరణి కో-ఆర్డినేటర్) ను బుధవారం కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ఏ ప్రదీప్ కుమార్ అదుపులోకి తీసుకుని విచారించగా నిందితుడు చేసిన నేరం అంగీకరించినందున కోర్టులో హాజరు పరచగా 14 రోజుల రిమాండ్ విధించారు.





## ‘యశోద’లో అరుదైన శస్త్రచికిత్స

### న్యూరోసర్జరీలో మైలురాయిని సాధించిన హాస్పిటల్ ● విజయవంతమైన బ్రెయిన్ ట్యూమర్ శస్త్రచికిత్స

**జగిత్యాల బ్యూరో(జనంసాక్షి):**ఒక సంచలనాత్మక శస్త్ర చికిత్సలో, సికింద్రాబాద్‌లోని యశోద హాస్పిటల్‌లో డాక్టర్. కె.ఎస్. కిరణ్ అతని ప్రవీణ బృందం విజయవంతంగా మెదడులో కణితి విచ్ఛేదనను విజయవంతంగా అమలు చేశారు. ఫోసా మెనింయోమా సైనస్‌ను ఆక్రమించడం. అసమానమైన ఖచ్చితత్వంతో అధిక-ప్రమాదకర ప్రక్రియను ఉపయోగిస్తూ, శస్త్రచికిత్స బృందం కణితిని సున్నితంగా తొలగించడానికి అత్యాధునిక ఇంట్రాఆపరేటివ్ నర్వ్ మానిటరింగ్ మరియు న్యూరో నావిగేషన్ టెక్నాలజీలను ఉపయోగించింది. విశేషమేమిటంటే, వారు స్థూల విచ్ఛేదనాన్ని సాధించారు, సంభావ్య సమస్యలను తగ్గించడానికి సైనస్ దగ్గర ఒక నిమిషం భాగాన్ని వ్యూహాత్మకంగా వదిలివేసారు. రోగి యొక్క శస్త్రచికిత్స తర్వాత కోలుకోవడం ఆపరే షన్ యొక్క విజయానికి నిదర్శనంగా పనిచేస్తుంది, రోగి-కేంద్రీకృత సంరక్షణ పట్ల డాక్టర్ కిరణ్ యొక్క తిరుగులేని

మిగతా 2లో..

# విధుల పట్ల నిర్లక్ష్యం

**పదో తరగతి మూల్యాంకన కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన ఉపాధ్యాయుడు సస్పెన్షన్ కొరడా జులిపించిన డిఇవో జనార్ధన్ రావు.**

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 10 (జనంసాక్షి)**

కరీంనగర్ పట్టణం లో బుధవారం రోజు 10వ తరగతి మూల్యాంకన కేంద్రంలో నిబంధలకు విరుద్ధంగా సెల్ ఫోన్ వాడడం , విధుల పట్ల నిర్లక్షంగా వ్యవహరించడం తో కరీంనగర్ డిఇవో జనార్దన్ రావు ఎస్.ఎ తెలుగు రాగం పేట చంద్రశేఖర్ రావు ఉపాధ్యాయుడిని ప్రభుత్వ స్కూల్ సవరన్ కోతి రాంపూర్ లో సర్వీస్ నుండి సస్పెన్షన్ చేశారు. మరో 4గురు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు ఇచ్చినట్లు తెలిసింది. ఎస్.ఎ తెలుగు రాగంపేట చంద్ర శేఖర్ రావు కరీంనగర్ జిల్లా టిపిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి గా పనిచేస్తుండడం విశేషం.

# హిజ్రాలు హద్దులు మీరద్దు.



**సుల్తానాబాద్, 10(జనంసాక్షి):** హిజ్రాలు హద్దులు మీరి ప్రవర్తించి డబ్బులు డిమాండ్ చేయవద్దని సుల్తానాబాద్ ఎస్సై చిట్ల శ్రావణ్ కుమార్ హెచ్చరించారు. బుధవారం స్థానిక పోలీస్ కార్యాలయంలో ఎస్ఐ శ్రావణ్ కుమార్ హిజ్రాలను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా హిజ్రాలు ప్రవర్తించకూడదని డబ్బులు ఇచ్చిన ఇవ్వకున్నా డిమాండ్ చేయవద్దని సూచించారు. సమాజంలో అందరూ సమానమేనన్న భావాన్ని తీసుకువెళ్లాలని, హిజ్రాలు అతిగా ప్రవర్తించి ప్రయాణికులకు, ప్రజలకు, యువకులకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరించకూడదని సూచించారు. ఫిర్యాదు వస్తే చట్టరీత్య చర్యలు తప్పవని ఎస్సై శ్రావణ్ కుమార్ హెచ్చరించారు. ఈ సందర్భంగా హిజ్రాలు ఎస్సై ఆదేశాల మేరకు నడుచుకుంటామని అంగీకరించినట్లు తెలిసింది.

# 'యశోద' అరుదైన శస్త్రచికిత్స

నిబ ద్ధతను హైలైట్ చేస్తుంది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని శస్త్ర చికిత్సల్లోకి చేర్చేందుకు అంకితభావం. యశోద హాస్పిటల్ ప్రతినిధి మాట్లాడుతూ, "ఈ విజయవంతమైన శస్త్రచికిత్స అత్యాధునిక వైద్య సంరక్షణను అందించాలనే మా లక్ష్యాన్ని నొక్కి చెబుతుంది. డాక్టర్ కిరణ్ నైపుణ్యం మరియు అధునాతన శస్త్రచికిత్సా పద్ధతుల ఉపయోగం కొత్త ప్రమా ణాన్ని ఏర్పాటు చేసింది. న్యూరోసర్జరీ."యశోద హాస్పిటల్ రోగి యొక్క రికవరీని పర్యవేక్షించడంలో అప్రమత్తంగా ఉం ది, వైద్య శ్రేష్ఠతలో ఈ ముఖ్యమైన మైలురాయిని జరుపుకుంటుంది. ఇన్నోవేషన్ మరియు నైపుణ్యం ద్వారా ఆరోగ్య సం రక్షణ సరిహద్దులను ముందుకు తీసుకురావడానికి సంస్థ తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది. మీడియా విచారణల కో సం, దయచేసి సంప్రదించండి: శిహాస్పిటల్ ప్రతినిధి యొక్క సంప్రదింపు సమాచారంరియశోద హాస్పిటల్ గురించి: య శోద హాస్పిటల్ ఒక ప్రముఖ ఆరోగ్య సంరక్షణ సంస్థ. నైపుణ్యం, సాంకేతికత మరియు కారుణ్య సంరక్షణ. నిరంతర ఆవిష్కరణలపై దృష్టి సారించి, ఆరోగ్య సంరక్షణ రంగంలో కొత్త బెంచ్‌మార్క్‌లను నెలకొల్పేందుకు ఆసుపత్రి కృషి చేస్తోంది.

# 'పొగ' ప్రాణాలు తీస్తోంది

అధికారులు స్పందించి ఈ పొగ మంటలను ఫైరింజల ద్వారా నిలిపివేసి డంపు యార్డు ను వేరే ప్రాంతానికి తరలించాలని ఒక ప్రకటనలో మున్సిపల్ అధికారులను, పాలకవర్గాన్ని వారు కోరారు. లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని కసిరెడ్డి సురేందర్ రెడ్డి, పైడిపల్లి రాజులు హెచ్చరించారు.

# కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

**పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని చిత్తుగా ఓడించాలి: తుమ్మల రాజారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు**



**గోదావరిఖని, ఏప్రిల్ 10, (జనంసాక్షి) :** సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఆర్జీ-1 పిట్ కార్యదర్శి పి.శ్రీనివాస్ అధ్యక్షతన స్థానిక జీఎం ఆఫీస్ గ్రౌండ్‌లో సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి నెలలు గడుస్తున్నా రెండు సంవత్సరాల కాలంతో గుర్తింపు పత్రం ఇవ్వకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలో భాగమేనని తెలిపారు.గుర్తింపు పత్రం ఇవ్వకుండా అధికారిక కార్యక్రమాలకు పిలవడం దురదృష్టకరమని, ఇప్పటికైనా వెంటనే గుర్తింపు పత్రం ఇచ్చి కార్మికుల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు.రానున్న పార్లమెంటు ఎన్నికలలో కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తు సింగరేణి సంస్థ బొగ్గు బ్లాక్‌లను కారు చౌకగా గుత్త పెట్టుబడుదారులకు కట్టబెట్టేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్న బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు కార్మిక వర్గం నడుం బిగించాలని పిలుపునిచ్చారు.మోడీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే మారిన కార్మిక చట్టాలను అమలు చేస్తూ ఇప్పుడున్న ఎనిమిది గంటల పనిదినాన్ని 12 గంటలకు చేసేందుకు కార్మికులపై మరింత పనిభారం మోపడనున్నారన్నారు.ఇప్పుడున్న ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న కార్మికుల రిజర్వేషన్లు తీసేందుకు దోహద పడుతుందని, ప్రజలు, కార్మికులు అనేక కష్టనష్టాలకు గురికావాల్సి వస్తుందని తెలిపారు.మతం మత్తులో కార్మికులను ప్రజలను మోసం చేస్తూ గుత్త పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తున్న ఈ ప్రభుత్వాన్ని ఓడించి ప్రజా కార్మిక అనుకూలమైన ఇండియా కూటమిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-1 కార్యదర్శి మండే శ్రీనివాస్, ఆరెపల్లి రాజమౌళి, సానం రవి, పి.శ్రీనివాస్, ఎస్.రవీందర్, ఉద్యోగస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

# ఇసుక తరలిస్తే ఊరుకోం

**- కాంగ్రెస్ పార్టీ నాయకుల హెచ్చరిక**
**- నిరాహార దీక్షకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ నేతలు**



సుల్తానాబాద్, 10(జనంసాక్షి): మండలంలోని గట్టపల్లి మానేరు పరివాహక ప్రాంతం నుండి ఇసుక క్వారీ అనుమతుల పేరిట మానేరు సంపదను దోచుకుంటే సహించేది లేదని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఇసుక క్వారీలకు ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు పరచి ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ నేతలు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని గట్టపల్లి మానేరు వాగు నుండి ఇసుకను దోచుకుపోతున్నారంటూ గత నాలుగు రోజులుగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇతర ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు చేస్తున్న నిరాహార దీక్ష కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నేతలు మిను పాల ప్రకాష్ రావు , అంతటి అన్నయ్య గౌడ్, తదితరులు రిలే నిరాహార దీక్ష శిబిరం వద్దకు వెళ్లి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రకాష్ రావు, దామోదర్ రావు, అన్నయ్య గౌడ్, ఎంపిటిసి సభ్యులు శీలం శంకర్, తదితరులు మాట్లాడుతూ మానేరు పరివాహక ప్రాంతాల నుండి ఇసుక క్వారీల పేరుతో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా దోపిడీ జరుగుతుందని, వెంటనే ప్రభుత్వం ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోడి కనకయ్య, రాజమౌళి తో పాటు గుర్రం శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


# విగ్రహ పునర్నిర్మాణానికి విరాళం

**కోనరావుపేట(జనంసాక్షి):** కొనరావుపేట మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో అంబేద్కర్ విగ్రహం వద్ద పునర్నిర్మాణంలో భాగంగా మార్బల్ కోసం రూ.9వేలను కోపరేటివ్ సంస్థ చైర్మన్ బండ నరసయ్య కమిటీకి అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా యువత నడుచుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ అంబేద్కర్ కమిటీ ప్రెసిడెంట్ కులేరి చంద్రయ్య వైస్ ప్రెసిడెంట్ యాస శంకర్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పోకల నారాయణ పాల్గొన్నారు



# ఓమోజయ ఆశ్రమంలో చండీయాగం

**ఎల్లారెడ్డిపేట(జనంసాక్షి):** ఓమౌజయా ప్రజ్ఞాన క్షేత్రంలో ఉగాది వేడుకలు శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదిన మహోత్సవం భాగంగా ఎల్లారెడ్డిపేట మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో బుధవారం ఓమౌజయా ఆశ్రమంలో చండీయాగం నిర్వహించారు. 9వ తేదిన ప్రారంభమైన శ్రీ సుదర్శన చక్ర చండీ యాగం 10వ తేదిన ఉదయం నాలుగు గంటల వరకు నిర్వహించబడగా, ఉదయం ఎనిమిది గంటలకు పూర్ణాహుతి సమర్పణ జరిగింది. అనంతరం ఓమౌజయా! భజన బృందం కీర్తనలతో భక్తులకు శ్రవణానందం కలిగించింది. సన్యాసి నూతన సంవత్సర పంచాంగం భక్తులకు రాశుల వారిగా తెలియచేయడం జరిగింది. శ్రీ క్రోధి నామ నూతన సంత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశ్రీశ్రీ పరమ పూజ్య మహా ప్రేమావతా స్వయంభూ ఆదిపరబ్రహ్మ జై మహావిభోక్తి: ప్రవచనం వీనుల విందుగా కొనసాగింది. ఈ సంవత్సరం ప్రజలందరికీ శుభం, లాభం జరగాలని ప్రజలు ఈర్ష్య అసూయలతో కాకుండా ప్రేమ, క్షమా గుణములతో జీవించాలన్నారు. ఈ వేడుకలలో భక్తోమాపయులు ప్రజలు రెండువేలకు పైగా పాల్గొన్నారు.





# కెరీర్ గైడెన్స్ పై విద్యార్థులకు అవగాహన

**వేములవాడ(జనంసాక్షి):** వేములవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కెరీర్ గైడెన్స్ పై బుధవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పదవ తరగతి పూర్తి అయిన తర్వాత విద్యార్థులు ఎంచుకోవాల్సిన విద్యా, ఉద్యోగ అవకాశాల పై కెరీర్ గైడెన్స్ నిపుణులు అంజి బాబు వారికి తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు రాజారత్నం మాట్లాడుతూ విద్యార్థులు చక్కటి ప్రణాళికతో భవిష్యత్తు తీర్చిదిద్దుకోవాలని, వారు చదువుకున్న పాఠశాలతో పాటు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు కోటేశ్వర్, శ్రీనివాస్, శ్రీదేవి, శిరోమణి, భాగ్యలక్ష్మి తదితర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# రాజన్న ఆలయ హుండీ లెక్కింపు

**- రూ.1 కోటి 27 లక్షల ఆదాయం**



**వేములవాడ ఏప్రిల్ 10 (జనంసాక్షి)**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో హుండీ లెక్కింపు నిర్వహించారు, ఆలయంలోని ఓపెన్ స్లాబ్ లో నిర్వహించిన 15 రోజుల హుండీ ఆదాయం1కోటి,27లక్షల ,78వెయిల,950 రూపాయిలు హుండీ ఆదాయం సమకూరింది.బంగారం;90 గ్రాములు.వెండి:9కిలోల 800గ్రాములు.సమకురినట్లు అధికారులు తెలిపారు.హుండీ లెక్కింపుఆలయ ఉద్యోగుల తో పాటుగా శివరామకృష్ణ భజన మండలి వారిచే లెక్కించారు.ఈ హుండీ లెక్కింపులోఆలయ ఈఓ డి.కృష్ణప్రసాద్ పర్యవేక్షణ లో కరీంనగర్ ఏసీ కార్యాలయం పరిశీలకులు సత్యనారాయణ ఆలయ ఏఈవోలు,అధికారులు పర్యవేక్షించారు.

# ఘనంగా శ్రీవాణి వార్షికోత్సవ వేడుకలు

సుల్తానాబాద్, 10(జనం సాక్షి) : బుధవారం నరసయ్య పల్లి లోని విజయ ఏసి గార్డెన్స్ లో శ్రీవాణి డిగ్రీ పీజీ కళాశాల వార్షికోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ లయన్ రేకులపల్లి విజయ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఏం సాధించాలి అనుకుంటున్నారో వాటి కలలుకని ఆ కలను సాకారం చేసుకోవడానికి నిరంతర కృషి చేయాలని తెలపడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్ కళాశాల వార్షిక నివేదిక సమర్పించడం జరిగింది. వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధాన చేయడం జరిగింది.



## పటేల్ యూత్ ఫోర్స్ పోస్టర్ ఆవిష్కరణ



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10 (జనంసాక్షి) :** ఈనెల 14న కరీంనగర్లో నిర్వహించే పటేల్ యూత్ ఫోర్స్ ప్రథమ వార్షికోత్సవ సభను జయప్రదం చేయాలని, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ యువత దేశానికి పట్టుకొమ్మలని, యువకులు ఐక్యంగా ఉంటే దేనినైనా సాధించవచన్నారు. యువత సామాజిక కార్యక్రమాలతో పాటు ప్రజలకు సమాజానికి ఉపయోగపడే మంచి కార్యక్రమాలను చేయాలన్నారు. పటేల్ యూత్ ఫోర్సుకు నావంతు అన్ని రకాల సహాయ సహకారం ఉంటుందన్నారు. ఈ మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూగురి మహేష్, కరీంనగర్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు వేల్పుల శ్రీనివాస్, సూదుల వెంకటరమణ,మూకస నాయకులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం అధ్యక్షులుగా తడుక బాలకిషన్



**ముస్తాబాద్ ఏప్రిల్ 10 (జనంసాక్షి) :** క్రోధి నామ సంవత్సరాన్ని పురస్కరించుకొని ముస్తాబాద్ శ్రీ మార్కండేయ దేవాలయంలో పద్మశాలి సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా తడుక బాలకిషన్, గౌరవ అధ్యక్షులుగా తాటిపాముల లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులుగా ఎనగందుల దశరథం, గౌడ మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా దొంత బాలరాజు, కార్యదర్శులుగా బిట్ల దేవానందం, గూడూరి భరతు, కోశాధికారిగా గౌడ కృష్ణారి, చిట్టి కోశాధికారిగా శ్రీరామ్ మనోహర్, గౌరవ సలహాదారులుగా తడక లక్ష్మీనారాయణ, బిట్ల వజ్రా నందం, దండె రామకృష్ణ, మండలి లక్ష్మీరాజం, దైవశెట్టి పుట్ట వైకుంఠం, కార్యవర్గ సభ్యులుగా తడుక ప్రభాకర్, గౌడ సహదేవ్, గౌడ అరుణ్, మెరుగు భూమేష్, గౌడ మల్లేశం, మారేల్లి శ్రీనివాసు, దొంత శ్రీనివాస్, బిట్ల సంతోష్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. నూతన కార్యవర్గాన్ని సభ్యులు సన్మానించి, అభినందించారు.

## కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా ఎన్నికైన వాకిట సత్యం రెడ్డికి ఘనంగా సన్మానం



**మల్లాపూర్ ఏప్రిల్10 (జనంసాక్షి)** కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా నియమితులైన ముత్యంపేట వాకిటి సత్యనారాయణ రెడ్డినీ బుధవారం శాలువా పూలమాలల తో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కట్కం జలంధర్ రెడ్డి, రైతు నాయకులు కొమ్ముల సంతోష్ రెడ్డి, కుక్క దువ్వ నరసయ్య, తేలు నరేష్, అల్ల వినోద్, బొలిశెట్టి అశోక్, ఉదిగిరి మనోజ్, దామ అంబేద్కర్, దామా రాజు, రాజ్ మహమ్మద్, రాజేష్, రాకేష్, నవీన్ఎ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ వీరభద్రేశ్వర స్వామి జాతర మహోత్సవం



**మల్లాపూర్ ఏప్రిల్10 (జనంసాక్షి)** మల్లాపూర్ మండలం సాతారం గ్రామంలో ఘనంగా శ్రీ విరభద్రేశ్వరా స్వామి జాతర గ్రామంలోని బోడగుట్టపై కోలువైవున్న విరభద్రేశ్వరా స్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా, ఆలయ పురోహితులు .శివకుమార్ శర్మ ఆధ్వర్యంలో అభిషేకం, హెూమం,బోనాలకార్యక్రమం అంగరంగవైభవంగా నిర్వహించారు. గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గున్నల శ్రీనివాస్ ,తాజమాజి సర్పంచ్ బొడ్డు సుమలత రాజేష్ ,గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పోతార్ల ప్రవీణ్ ఉపాధ్యక్షులు బాలుసు రెడ్డి, క్యాషియర్ జంబుకా రమేష్, విడిసి సభ్యులు జిన్న ముత్యాలు, సంకోజి లక్ష్మా చారి, ఉడుగుల గంగాధర్, గొడుగు గంగరాజం, బాస వేణి రమణ, హనుమాన్ దీక్ష షాములు పాల్గొన్నారు.

# రాగి వైరు దొంగతనం కేసులో ఇద్దరి అరెస్ట్

## మంథని సీఐ వెంకటేశ్వర్లు




**రామగిరి, (జనంసాక్షి) :** రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఓసిపి -2 పరిధిలో నాలుగు రోజుల క్రితం జరిగిన రాగి వైరు దొంగతనం కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు మంథని సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం రామగిరి పోలీస్ స్టేషన్లో ఎస్సై సందీప్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాగేపల్లి ఎక్స్ రోడ్ వద్ద రామగిరి ఎస్సై సందీప్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా అనుమాదాస్పదంగా ఇద్దరు వ్యక్తులు బైకుపై ఒక సంచి తో కనబడగా వారిని ఆపి తనిఖీ చేయగా ఒక సంచిలో సుమారు 24 కిలోల కాపర్ వైరు దొరికినట్లు సిఐ తెలిపారు. వీరిని విచారించగా పస్తాం తిరుపతి,గ్రామం నవాబ్ పెట్ , మోటం అజయ్, గ్రామం :దేవులపల్లి, సుల్తానాబాద్ మండలం ప్రస్తుతం నాగేపల్లి గ్రామంలో నివసిస్తున్నారు అని తెలుపడం జరిగిందని, వీరి దగ్గర దొరికిన రాగి వైరు విలువ దాదాపు 85 వేల రూపాయలు ఉంటుందన్నారు. అట్టి కాపర్ వైరు

లద్నాపూర్ వైసీపీ టు వద్ద దొంగతనం చేసినారని తెలపగా వెంటనే వీరిద్దరిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సిఐ తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ప్రవాస భారతీయులు



**వీణవంక ఏప్రిల్ 10 (జనంసాక్షి)** వీణవంక మండలంలోని కోర్కల్ గ్రామానికి చెందిన అంబాల అంకుషమ్మా ఇటీవల మృతి చెందగా ఈ నీరుపేద కుటుంబన్నికి వీణవంక మండలంలోని కోర్కల్ గ్రామానికి చెందిన ప్రవాస భారతీయులు కర్ర హరిన్ రెడ్డి.కర్ర వినయ్ రెడ్డిలు.అంబాల అంకుషమ్మ మృతి చెందగా ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకొని అమెరిక నుండి ఫోన్ కాల్ ద్వారా వారి కుమారులను పరామర్శించి వారికి 5000 ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన కర్ర గోపాల్ రెడ్డి కుమారులు ప్రవాస భారతీయులు కర్ర హరిన్ రెడ్డి. కర్ర వినయ్ రెడ్డి లు ఆర్థిక సహాయం అందించారు.మృతి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.గ్రామానికి చెందిన వారి అనుచరులు పూదరి అనిల్.పూదరి ప్రేమ్. రావణవేణి అనిల్.పూదరి శ్రీను.రావణవేణి రాజు.పూసల కుమార్.నల్లగొని కొండల్ గౌడ్.బుడిగే రాజకుమార్లు ద్వారా ఇట్టి ఆర్థిక సాహయం అందించారు. వారు మాట్లాడుతూ గ్రామంలో నిరుపేదల కోసం మరెన్నో సేవలతో పాటు ఆర్థిక సహాయాలు అందిస్తాము అని వారు అన్నారు.

## సాతారంలోఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో రాజేందర్ రెడ్డి



**మల్లాపూర్ ఏప్రిల్ 10(జనంసాక్షి)** ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో రాజేందర్ రెడ్డి మండలంలోని సాతారం గ్రామంలో బుధవారం ఉపాధి హామీ పనులను పరిశీలిస్తూ ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ శ్రమకు తగిన మూల్యం ఉంటుందని ఆయన సూచించారు. అలాగే కనీసం ప్రతికూలికి రోజుకు250 వచ్చేటట్లు పనిచేయించాలని ఫీల్డ్ అసిస్టెంట్ కు వివరించారు. కూలీలకు పని చేస్తున్న సమయంలో కూలీలకు సన్ షేడ్ (టెంట్లు), తాగునీరు, ఓఆర్ ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స కిట్లను అందుబాటులో ఉంచాలని వారికి వివరించారు. జాబు కార్డులో మీరు చేసిన పని దినాలను రోజువారిగా నమోదు చేయించుకోవాలని ఎవరికైనా పని చేసిన పని దినాల లలో డబ్బులు పడినట్లయితే ఫీల్డ్ అసిస్టెంట్ కు పేర్లు నమోదు చేసి ఇవ్వాలనివివరించాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ఈపీవో సతీష్, కార్యదర్శి వినోద్ మరియు ఉపాధి కూలీలు ఉన్నారు.

# బోధన్‌లో చాయ్ పే చర్చలో పాల్గొన్న ఎంపీ అరవింద్ ధర్మపురి

### ఎడపల్లిలో కొనుగోలు కేంద్రం పరిశీలన

**బోధన్, ఎడపల్లి, మార్చి 10 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణంలో బుధవారం సాయంత్రం చాయ్ చర్చలో భాగంగా నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు అరవింద్ ధర్మపురి పాల్గొన్నారు. మొదట ఎడపల్లి మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించడంతో పాటు రైతులతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎంపీ అరవింద్ ధర్మపురి మాట్లాడుతూ, కాంగ్రెస్ సర్కారు ఇచ్చిన వాగ్దానం ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. వారికి ఐదు రూపాయల బోనస్ ఇస్తానని ఇప్పటివరకు ఇవ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన అన్ని వాగ్దానాలను నెరవేర్చాలని లేకుంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఎంపీ అరవింద్ ధర్మపురి ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాశ్ రెడ్డి, వడ్డీ మోహన్ రెడ్డి, జిల్లా నాయకులు సుధాకర్ చారి, హనుమంత్ రెడ్డి, బోధన్ పట్టణ అధ్యక్షులు కొలిపాక బాలరాజు, ఎడపల్లి మండల బిజెపి అధ్యక్షులు కోల ఇంద్రకరణ్ తో పాటు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# మండలంలో కొనుగోలు కేంద్రల ప్రారంభం

**ముత్తారం (జనంసాక్షి)**

దళారులను నమ్మి మోసపోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించాలని ఎంపిఓ భైరి వేణు మాధవ్ రైతులకు సూచించారు. సెర్ఫ్ ఆధ్వర్యంలో ముత్తారం మండలంలోని మచ్చుపేట, హరిపురం, మైదంబండ, కేశనపల్లి, ముత్తారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపిఓ భైరి వేణు మాదవ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయిస్తే ప్రభుత్వం అందించే మద్దత ధర లభిస్తుందని, దళారులను నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు. క్వింటాల్కు గ్రేడ్ ఏ ర కంకు 2203 రూపాయలు, సాధారణ రకంకు 2183 రూపాయలను ప్రభుత్వం అందిస్తుందని తె లిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం పద్మ, ఎఇఓ హారిక, సిసిలు తిరుపతి, రాజ్యలక్ష్మి, రాధిక, కమిటీ సభ్యులు, రైతులు, హమాలీలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిక



**ఆర్మూర్, ఏప్రిల్ 10 (జనం సాక్షి):** ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి సమక్షంలో డొంకేశ్వర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్మూర్ నియోజకవర్గంలోని బహుజన సమాజ్ వాది పార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు,ఉమ్మడి నందిపేట్ మండలం అంబేద్కర్ సంఘ అధ్యక్షుడు సుంకరి నాగరాజు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాజా గౌడ్,సాయినాథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వడగళ్ల వానకు దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం చెల్లించాలి



**బోధన్, మార్చి 10 ( జనంసాక్షి ) :** గత రెండు, మూడు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు, వడగళ్ల వానకు వరి, మొక్కజొన్న, పొద్దు తిరుగుడు, ఇతర ఉద్యాన పంటలు తీవ్రంగా దెబ్బ తిన్నాయని ఈ మేరకు రాష్ట్ర సర్కారు రైతులను ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బోధన్ డివిజన్ కార్యదర్శి పుట్ట వరదయ్య డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ, చేతికొచ్చిన పంట ప్రకృతి వైపరీత్యం మూలంగా నష్టం జరగడంతో రైతులు తీవ్ర మనోవేదనకు గురైతున్నారన్నారు. కావున తక్షణం రాష్ట్ర ప్రభుత్వం దెబ్బ తిన్న పంటలకు నష్ట పరిహారం ఎకరాకు 30,000 వేలు చెల్లించాలని, తేమ, తాలు, తరుగుతో సంబంధం లేకుండా ప్రభుత్వం ధాన్యం ఇతర పంటలు కొనుగోలు చేయాలని, తిరిగి ఖరీఫ్ సీజన్ కు కొత్త రుణాలు, పెట్టుబడి సాయం చేయాలని, 2లక్షల రుణ మాఫీ చేయాలని, కౌలు రైతులకు ఇస్తమన్న పెట్టుబడి సాయం తక్షణం అమలు చేయాలని, వరి పంటకు 500 రూపాయలు బోనస్ అమలు చేయాలని, విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు ఉచితంగా సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# కాంతి హైస్కూల్లో చిన్నారుల కాన్వకేషన్ డే




**ఆర్మూర్ (జనంసాక్షి):** పట్టణంలోని కాంతి హైస్కూల్లో చిన్నారులకు కాన్వకేషన్ డే బుదవారం ఘనంగా నిర్వహించారు. ఉత్తీర్ణతను సాధించిన చిన్నారులకు పట్టబద్రులై సర్టిఫికెట్లను అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కాంతి గంగారెడ్డి మాట్లాడుతూ గతంలో డిగ్రీ పూర్తయినప్పుడు ఇటువంటి వేడుకలు నిర్వహించేవారని,చిన్నతనంలోనే ఒక లక్ష్యాన్ని సాధిస్తే ఉండే అనుభూతి ఎలా ఉంటుందో పిల్లలకు పరిచయం చేసేందుకు కాన్వకేషన్ డేని చిన్నారులకు నిర్వహిస్తున్నామని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి తల్లిదండ్రులకు కూడా వర్క్ షాప్స్ నిర్వహిస్తామన్నారు.పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ విద్యార్థుల తల్లిదండ్రులు వందల సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నిజామాబాదు జిల్లా మహిళా జర్నలిస్టుల సంఘం ఎన్నిక

**బోధన్ (జనంసాక్షి) :** నిజామాబాదు జిల్లా మహిళా జర్నలిస్ట్ అసోసియేషన్ ఎన్నికలు బుధవారం జరిగాయి. ఈ కమిటీకి అధ్యక్షురాలిగా బైస సంగీత ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీలో జనరల్ సెక్రటరీగా సోని, కోశాధికారిగా అనిత, వైస్ ప్రెసిడెంట్ గా ఆశ్ర, సహాయ సెక్రటరీగా లావణ్య, కమిటీ మెంబెర్స్ గా అర్చన, తులసి, సౌందర్యం, దీపికా, వాణి, ప్రసన్న, కావ్య, రోషిని, సంజన, రజిత ఎన్నికయ్యారు.



అధ్యక్షురాలు బైస సంగీత మాట్లాడుతూ, జిల్లా కమిటీలలోనే కీలకమైనదని నిజామా బాదు జిల్లా మహిళా జర్నలిస్ట్ అసోసియేషన్ అని అధ్యక్షురాలు బైస సంగీత తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మీడియాలో వివిధ పలు విభాగాలలో పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్ట్ లు, డెస్క్, ఎలక్ట్రానిక్ ,ప్రింట్ మీడియాల లో పనిచేసే మహిళలు ఈ కమిటీ సభ్యులుగా ఉంటారని ఆమె తెలిపారు.

# పంటలు పరిశీలించిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి

**బోధన్ (జనంసాక్షి) :** సాలూర మండలం సాలంపాడ్ శివారులో గత రెండు రోజుల నుండి కురిసిన వడగళ్ల వానకు నష్టపోయిన వరి పంటలను బుధవారం జిల్లా వ్యవసాయ అధికారి వాజీద్ హుస్సేన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వడగళ్ళ వానకు నష్టపోయిన రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సాయి చరణ్ , బస్వంతరావు పటేల్, సంతోష్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# బోధన్ ఎంపీపీ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు



**బోధన్, మార్చి 10 ( జనంసాక్షి ) :** సాలూర మండల కేంద్రంలోని తన స్వగృహంలో బుధవారం బోధన్ ఎంపిపి బుద్దె సావిత్రి రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మైనారిటీ సోదరులకు ఘనంగా ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఉపవాస దీక్షల సందర్భంగా వారికి ఫలాహారాలను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రంజాన్ మాసం సందర్భంగా మైనార్టీ సోదరులు ఎంతో దీక్షతో కఠినమైన ఉపవాసాన్ని పాటిస్తారని, వారికి అల్లా ఎల్లప్పుడు చల్లగా చూడాలని ఆకాంక్షించారు. ప్రజాస్వామ్య దేశంలో అన్ని మతాల సారాంశం ఒకటేనని, బోధన్ మండలంలో సైతం కులమతాలకతీతంగా పండగలను ఘనంగా జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ పెద్ద నాయకులు, గ్రామ పెద్దలు కేజీ గంగారాం, స్వామిగౌడ్, ఇల్తెపు గంగారాం ఎల్మదత్తు, శివకాంత్ పటేల్, శివరాజ్ పటేల్,ఘంటే.లక్ష్మణ్ పటేల్, గాండ్ల రాజేశ్వర్, శ్రీరామ్.గంగాధర్, సాలూర షకిల్, యూసుఫ్, ఖాదర్, చంటి, బండే గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన బిజెపి నాయకున్ని పరామర్శించిన మోహన్ రెడ్డి



**బోధన్, మార్చి 10 ( జనంసాక్షి ) :** సాలూర మండలం ఖాజాపూర్ గ్రామానికి చెందిన కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు సాయిలును బుధవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి పరామర్శించారు. సాయిలుకు చెందిన పంటపొలం గత 3 రోజుల వడగళ్ళ వానకి పొలం నేలమట్టమవడంతో విషయం తెలుసుకొని నేడు వారి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డి మోహన్ రెడ్డి, బిజెపి బోధన్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్, సాలూర మండల అధ్యక్షులు ప్రవీణ్, రెంజల్ వైస్ ఎంపీపీ క్యాతం యోగేష్, ప్రధాన కార్యదర్శి సాయినాథ్, బిజెపి నాయకులు బాబు, శ్రీధర్, ప్రకాష్, మారుతీ, దత్తాత్రి, రమణ రావ్, పాండు కార్యకర్తలు ఉన్నారు.

# రోడ్లపై వరి ధాన్యాన్ని పోసే రైతే బాధ్యులు

## రూరల్ సీఐ సదన్ కుమార్

**ముస్తాబాద్ ఏప్రిల్ 10 (జనం సాక్షీ) :** ముస్తాబాద్ మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్లో సిరిసిల్ల రూలర్ సిఐ,సదన్ కుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, మండలంలో రైతులు రోడ్లపై వడ్లను వార పెట్టద్దు వడ్లను రోడ్లపై పోయడం వలన యాక్సిడెంట్లు జరుగుతున్నాయి దీన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు పోలీస్ శాఖకు సహకరించాలని రైతులను కోరారు, రోడ్లపై వడ్లు పోసినట్టు ఉంటే దానికి బాధ్యత రోడ్లపై పోసిన రైతే బాధ్యత వహించాలని సిఐ సదన్ కుమార్ అన్నారు, ఆయన వెంట స్థానికై శేఖర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

